

## రాహుల్ ప్రధాని కావాలనుకుంటున్నారు

- గడపగడపకూ పంచ్ న్యాయ కు స్పందన
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

- వివరాలు 5లో..



## కాంగ్రెస్ ఉన్నన్ని రోజులు కార్మికుడే రాజు

- సింగరేణికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

- వివరాలు 4లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 11

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 21 ఏప్రిల్ 2024 | పేజీలు 5

# దోచుకున్నోళ్లకు.. దోచుకున్నంత..!

సుడా అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి.. పాలకవర్గం, అధికార వర్గం కుమ్మక్కు!

తనిఖీలు లేవు.. పంచనామాలు లేవు.. ఇష్టారాజ్యంగా అనుమతులు

కమిటీ నామమాత్రమే అధికారం అంత అధికార చైర్మన్‌దేనట! కమిటీకి నచ్చితేనే పర్మిషన్

పునర్నిర్మాణ అనుమతుల్లో అక్రమాలు బహుళ అంతస్తుల బిల్డింగులపై కన్నెత్తి చూడని పాలకులు?


అనుమతుల్లో అధికారుల చేతివాటం? అక్రమాలు బయటకు రావాలంటే సిట్ వేయాలని సంఘాల డిమాండ్

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

అటు పాలకవర్గం.. ఇటు అధికారులు అవినీతికి, అక్రమాలకు పాల్పడేందుకే శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ (సుడా) ఏర్పాటు అయిందేమోనని అనిపిస్తోంది. ఎందుకంటే.. సుడాలో వెలుగులోకి వస్తున్న లీలలు అన్నీఇన్నీ కావు. తవ్వినకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఒకటా.. రెండా.. రూపాయా.. రెండు రూపాయలా.. కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. ఇప్పటికే తప్పుడు ప్రొసీడింగులతో ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడిన బాగోతం వెలుగులోకి వచ్చింది. తాజాగా.. బిల్డింగుల నిర్మాణాలు, పర్మిషన్ల అంశంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ఏకంగా ఓ కమిటీని వేసి ఇష్టారాజ్యంగా తమ ఆటలను సాగించినట్లుగా సమాచారం. ఆ కమిటీ ఎలా చెబితే అలా అధికారులు పనిచేసినట్లుగా టాక్. ఎలాంటి తనిఖీలు.. మరెలాంటి పంచనామాలు లేకుండా అక్రమంగా అనుమతులు ఇచ్చి వసూళ్లకు పాల్పడినట్లుగా తెలుస్తోంది.



2




## కలకలం రేపిన 'సుడా' కథనం

కాగా.. తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో శనివారం పబ్లిష్ అయిన 'సూడ.. సుడా లీలలు వేరయా..!' కథనం కలకలం రేపింది. అటు సుడా పాత చైర్మన్, కమిటీ సభ్యులు, ఇటు అధికారుల్లో ప్రకంపనలు సృష్టించింది. అసలు ఆ ప్రొసీడింగులు ఎలా బయటకు వచ్చాయి..? క్యాపిటల్ ప్రతినిధికి ఎలా చిక్కాయి..? అంటూ ఆరా తీయడం కనిపించింది. అటు.. పాలకులు, అధికారులు సైతం ఈ కథనంపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు దిద్దుబాటు చర్యలకు దిగబోతున్నట్లు సమాచారం. ఎవరైనా తనిఖీలకు వచ్చినా ఎలాంటి ఆధారాలు దొరకకుండా ముందస్తు జాగ్రత్తలకు పోతున్నట్లుగానూ తెలిసింది.




## బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్

కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.



3

## సంజయ్ ఏం చేశాడో చెప్పాలి

GENERAL STORY

# దోచుకున్నోళ్లకు.. దోచుకున్నంత..!

**సుడా అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి..**

**పాలకవర్గం, అధికార వర్గం కుమ్మక్కు!**

**తనిఖీలు లేవు.. పంచనామాలు లేవు..**

**ఇష్టారాజ్యంగా అనుమతులు**

**కమిటీ నామమాత్రమే..**

**అధికారం అంత అధికార చైర్మన్‌దేనట!**

**కమిటీకి నచ్చితేనే పర్మిషన్**

**పునర్నిర్మాణ అనుమతుల్లో అక్రమాలు**

**బహుళ అంతస్తుల బిల్డింగులపై కన్నెతి చూడని పాలకులు?**

**అనుమతుల్లో అధికారుల చేతివాటం?**

**అక్రమాలు బయటకు రావాలంటే సిట్ వేయాలని సంఘాల డిమాండ్**



**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

అటు పాలకవర్గం.. ఇటు అధికారులు అవినీతికి, అక్రమాలకు పాల్పడేందుకే శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ (సుడా) ఏర్పాటు అయిందేమోనని అనిపిస్తోంది. ఎందుకంటే.. సుడాలో వెలుగులోకి వస్తున్న లీలలు అన్నీఇన్నీ కావు. తవ్వినకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఒకటా.. రెండా.. రూపాయా.. రెండు రూపాయలా.. కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. ఇప్పటికే తప్పుడు ప్రొసీడింగులతో ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడిన బాగోతం వెలుగులోకి వచ్చింది. తాజాగా.. బిల్డింగుల నిర్మాణాలు, పర్మిషన్ల అంశంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ఏకంగా ఓ కమిటీని వేసి ఇష్టారాజ్యంగా తమ ఆటలను సాగించినట్లుగా సమాచారం. ఆ కమిటీ ఎలా చెబితే అలా అధికారులు పనిచేసినట్లుగా టాక్. ఎలాంటి తనిఖీలు.. మరెలాంటి పంచనామాలు లేకుండా అక్రమంగా అనుమతులు ఇచ్చి వసూళ్లకు పాల్పడినట్లుగా తెలుస్తుంది.

## అక్రమంగా అనుమతులు

సుడా పరిధిలో ఈ ఐదేళ్లలో భారీ సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. ఒకరికంటే ఒకరు ఎత్తులో అంతస్తుల మీద అంతస్తులు నిర్మించారు. అయితే.. చాలా వరకు బిల్డింగుల పర్మిషన్లలో ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఉదాహరణకు.. రామకృష్ణ (పేరు మార్చాం) అనే అతను బిల్డింగు నిర్మాణం చేపడుతుంటే అక్కడికి సుడా తరఫున ఆఫీసర్ కమిటీ వెళ్లాలి. పంచనామా నిర్వహించి.. ఆ తదుపరి నిబంధనల ప్రకారం ప్లానింగ్ ఉన్నదా లేదా పూర్తి లీగల్ గా ఉందా చూడాలి. అన్నీ ఓకే అనుకున్న తరువాతనే పర్మిషన్ ఇవ్వాలి. కానీ.. సుడా పరిధిలో మాత్రం అలాంటివి ఏవీ చేపట్టడం లేదని కేవలం ఓ ఆఫీసర్ మాత్రమే అక్కడకు వెళ్లి ముందుగా సైట్ చూస్తారు. ఆ తరువాత అన్ని రకాల కొలతలు తీస్తారు. చివరికి ఆ ఓనర్‌తో కుమ్మక్కు అవుతారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఆ బిల్డింగ్ నిర్మాణ పర్మిషన్‌కు సుమారు 2 నుంచి 3 లక్షల వరకు ఆన్‌లైన్‌లో ఫీజు వస్తే.. ఫలానా అధికారి మాత్రం యజమానితో మాట్లాడి లక్ష రూపాయలకే సెట్ చేస్తారని సమాచారం. మినిమం ఫీజు తీసుకొని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి పర్మిషన్ ఇవ్వడం వారికి వెన్నతో పెట్టిన విద్య. లీగల్‌గా ఉంది అన్ని అనుమతులు ఉన్న వారికి అనుమతులు రావాలంటే నెలలు పట్టాల్సిందే అని ఒక మధ్యతరగతి మనిషి ఆవేదన!

## అధికారుల మాయాజాలం

సుడా పరిధిలోని పర్మిషన్ల కోసం సూడ నిబంధనల ప్రకారం ఒక కమిటీ వేశారు. అందులో రెవెన్యూ, మున్సిపల్, పోలీసుతోపాటు పంచాయితీ రాజ్ అధికారి/ రెవెన్యూ ఉండాలి. వీరంతా ఈ సైట్ విజిట్ చేసి అంత లీగల్ గా ఉంటే అనుమతి లొకేషన్ వెరిఫికేషన్ తో ఇవ్వాలి . కానీ ఒక అధికారి వెళ్లి వాళ్లతో మీరు లీగల్ వెళ్తే మీకు అందదా మూడు నుండి నాలుగు లక్షలు అవుతాయి అంత ఆన్లైన్ లో క్లియర్ ఉంటది మీరు మాకు లక్ష నుండి రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నారని సదరు భవన యజమాని అంటున్నారు. వారు చెప్పినట్లుగా యజమాని వినాల్సిందే. కాదు.. కూడదు.. అని మొండికేస్తే పర్మిషన్ అంశంలో ఫైల్‌ను పెండింగ్‌లో పెడుతుంటారని సమాచారం. అందుకే.. సుడా పరిధిలో అనుమతులు మంజూరు చేసే విధానంలో అధికారుల మాయజాలం అంతాఇంతా కాదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దరఖాస్తు, స్థలం, నిర్మాణ అనుమతికి సంబంధాలు లేకుండా అడ్డగోలు అవినీతికి పాల్పడినట్లుగా తెలుస్తోంది. దీనికితోడు ఏదేని బిల్డింగ్ తొలగించి.. కొత్త బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలనుకుంటే వాటిలో వీరి పర్సంటేజీ మామూలుగా లేదు. అనుమతిని బట్టి ధరను ఇంజనీర్లు నిర్ణయిస్తుంటారు. ఒక్క ఫ్లోర్‌తో గతంలో ఉన్న బిల్డింగ్ కి బహుళ అంతస్థు అనుమతి తీసుకోవాలి అనుకుంటే డిస్మాంటల్ కింద చూపెట్టి తక్కువ టాక్స్ వేశారని ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సమాచారం. ఓపెన్ ల్యాండ్ పోటోలు అ సైట్ లో పొందుపరుస్తున్నారని ఇలా ఆన్లైన్ తప్పుడు పత్రాలు పెట్టి పర్మిషన్ ఇచ్చేస్తారనీ తెలిసింది. ఆ తదుపరి ఆ ఇంటి యజమాని మూడు నాలుగు ఫ్లోర్లు వేసిన దాఖలాలు సిటీ, రూరల్ పరిధిలో చాలా వరకు ఉన్నాయి.

## విచారణ చేపడితే వెలుగులోకి ఎన్నో అక్రమాలు

సుడా పరిధిలో గత కమిటీ, అధికారుల ఆధ్వర్యంలో ఎన్నో అక్రమాలు జరిగినట్లుగా తెలుస్తోంది. అనుమతుల్లో అధికారుల నివేదికనే కీలకంగా మారినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ కమిటీ నివేదిక ప్రకారం పాలకులు నడిచినట్లుగానూ తెలుస్తోంది. దాంతో ఎవరికి వారుగా ముడుపులు పంచుకున్నట్లుగానూ సమాచారం. ఇదంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరుగగా.. కొత్తగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓసారి సుడాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రత్యేక కమిటీని నియమించి విచారణ చేపడితే ఎన్నో అక్రమాలు వెలుగు చూస్తాయని అంటున్నారు. కొత్త ప్రభుత్వం, కొత్త సుడా చైర్మన్ ఈ అవినీతి, అక్రమాలపై దృష్టి సారిస్తారో లేదో చూడాలి.

## కలకలం రేపిన 'సుడా' కథనం

కాగా.. తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో శనివారం పబ్లిష్ అయిన 'సూడ.. సుడా లీలలు వేరయా..!' కథనం కలకలం రేపింది. అటు సుడా పాత చైర్మన్, కమిటీ సభ్యులు, ఇటు అధికారుల్లో ప్రకంపనలు సృష్టించింది. అసలు ఆ ప్రొసీడింగులు ఎలా బయటకు వచ్చాయి..? క్యాపిటల్ ప్రతినిధికి ఎలా చిక్కాయి..? అంటూ ఆరా తీయడం కనిపించింది. అటు.. పాలకులు, అధికారులు సైతం ఈ కథనంపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు దిద్దుబాటు చర్యలకు దిగబోతున్నట్లు సమాచారం. ఎవరైనా తనిఖీలకు వచ్చినా ఎలాంటి ఆధారాలు దొరకకుండా ముందస్తు జాగ్రత్తలకు పోతున్నట్లుగానూ తెలిసింది.



## 3వ రోజు ఆరుగురు నామినేషన్లు

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** పార్లమెంటు స్థానానికి మూడో రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య, మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్, పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పేర్కొన్నారు. ఇప్పటివరకు మూడు రోజులు కలుపుకొని 13 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు తెలిపారు.






## సంజయ్.. నియోజకవర్గానికి ఏం చేశావ్

**టీపీసీసీ కార్యదర్శి రహమత్ హుస్సేన్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** బండి సంజయ్ ఐదు సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా ఉండి కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి ఏం చేశావో శ్వేతపత్రం విడుదల చేయాలని టీపీసీసీ కార్యదర్శి రహమత్ హుస్సేన్ డిమాండ్ చేశారు. 'నీ స్థాయి నీ లెక్క ఎంత సంజయ్ నీది కౌన్సిలర్ స్థాయి, మొన్నటికి మొన్న ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినావు, అర్థం కాని విధంగా మాట్లాడుతూ నీ తండ్రి ప్రభుత్వ టీచర్ ఉద్యోగి అని ఇరిగేషన్ డిపార్ట్మెంటులో పనిచేస్తాడని గతంలో చెప్పిన నీవు నీ తండ్రి ఏ ఉద్యోగి ఏ శాఖలో పని చేస్తాడో తెలియని రాజకీయ అజ్ఞానివి. పార్లమెంటు సభ్యుడుగా నీవు పార్లమెంట్కు ఎన్నిసార్లు అటెండ్ అయినావు, ఎన్ని ప్రశ్నలు వేసినావు .తెలంగాణ రావడానికి ప్రధాన కారణం పొన్నం ప్రభాకర్ గారు పార్లమెంటు సమావేశంలో పెప్పర్ స్ప్రే దాడికి ఎదురోడ్డు అందరిని ఒప్పించి తెలంగాణ తీసుకురావడానికి కారణమైనాడు, నీవు అమాయక హిందువులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నావు. బిజెపి హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది మహిళలను వంచిస్తున్నారు మీ పాలనలో దేశం 30 సంవత్సరాలు వెనక్కిపోయినది, పొన్నం ప్రభాకర్ పై మాట్లాడితే ఊరుకునేది లేదు. బండి సంజయ్, మొన్న జరిగిన హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో 8,338 ఓట్లు తెచ్చు కొని డిపాజిట్లు కోల్పోయిన నాయకులు ఈరోజు పొన్నం ప్రభాకర్ గారి గురించి మాట్లాడుతున్నారు' అని అన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు హైమద్ అలీ నగర కాంగ్రెస్ నాయకులు ధర్నా సింగ్, రాజకుమార్ పాల్గొన్నారు.



## ఇసుక డంపు స్వాధీనం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక డంపులను బెజ్జంకి పోలీసులు పట్టుకొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు.



## బోనం ఎత్తిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**తెలంగాణ క్యాపిటల్, సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని పూసాలలో బొడ్రాయి శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన, పోచమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. బోనం ఎత్తుకున్న అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



## ఇసుక రవాణాను వెంటనే ఆపాలి

### బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష

**తెలంగాణ క్యాపిటల్, సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం కథంభాపూర్ గ్రామంలో నిలువ ఉన్న ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని వెంటనే ఆపేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిలువ ఉన్న ఇసుకను, ప్రకృతి కాపాడుకోవాలని అన్నారు. ప్రొసీడింగ్ 284 ప్రకారం మార్చిలో కలెక్టర్ పెద్దపల్లి నియోజకవర్గంలో 15 ప్రాంతాల్లో ఇసుకను తవ్వండి అని ఆమోదించారని చెప్పారు. దాని తర్వాత ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ లేదని, ఎట్టి పరిస్థితిలో ఇసుకను తవ్వడానికి వీలు లేదని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కదంబపూర్ సర్పంచ్ కూడా అజయ్, సుల్తానాబాద్ అధ్యక్షుడు వాహీద్, కదంబపూర్ యూత్ గోస్కుల కుమార్, తొంతి హరికృష్ణ, ఆరెపల్లి అజయ్, లెంకల రవీందర్ రెడ్డి, సుద్దాల శివకుమార్, పవన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంజయ్ ఏం చేశాడో చెప్పాలి



### నేను ఏ పనులు చేశానో చెప్తా

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** ప్రస్తుతం ఉన్న ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌కు ఏం చేశాడో చెప్పాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శనివారం చొప్పదండి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గంగాధరలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎంపిగా ఉన్నప్పుడు ఎన్నో పనులు చేశానని, పాస్ పోర్ట్ ఆఫీస్, మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, మాతా శిశు ఆసుపత్రి, ఇవ్వన్నీ తానే తెచ్చానని చెప్పారు. సంజయ్ ఎంపిగా ఉన్నప్పుడు చొప్పదండి నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పాలన్నారు. నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారో అడగాలన్నారు. మొన్న శ్రీరామ నవమికి రాముల వారి కళ్యాణానికి మనం అందరం వెళ్ళలేదా.. అతను ఒక్కడే శ్రీ రాముని భక్తుడా అని ప్రశ్నించారు. పెద్ద హిందువుని ఆని చ్చెప్పుకునే కేసీఆర్ కొండగట్టు వేములవాడ ధర్మపురికి ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలని, దేవాలయాల అభ్భివృద్ధికి పైసలు ఇస్త అని హామీ ఇచ్చి ఒక్క పైసా ఇవ్వలేదు అని చెప్పాడు. వినోద్ కుమార్ వలస జీవి అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయడానికి కరీంనగర్ ప్రాంతం వారు ఎవ్వరూ లేరా అని అడిగారు. సీనియర్ లీడర్ వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ అబద్ధాల కోరు ఆని, చొప్పదండిలో బీఆర్ఎస్ పార్టీ చచ్చి పోయిందని చెప్పారు. వినోద్ కుమార్ ఒక వలస పక్షి ఆని అన్నారు. బీఆర్ఎస్ కి ఓటు వేస్తే మోడీకి వేసినట్టే అని అన్నారు. డీజిల్ పెట్రోల్ రెట్లు పెంచే బిజేపీకి ఓటు వేద్దామా అని అడిగారు. రామ రాజ్యం అని చెప్పుకుందాం – బిజేపిని అంతం చేద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్దామన్నారు. బై బై బండి – బై మోడీ అంటూ నినదించారు. తనకు తమ తండ్రికి నియోజకవర్గంతో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. తమ తాతది గోపాలరావుపేట అని, తాను వ్యాపార రీత్యా అక్కడి నుండి బయటకి వెళ్లానని చెప్పారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నా కంఠంలో శ్వాస ఉన్న వరకు మీకు సేవ చేస్తా అని చెప్పారు. నియోజకవర్గంలో ఒక్క ఎకరం కూడా ఎండిపోనివ్వను అని మాట ఇచ్చారు. రాష్ట్రంలో తీవ్ర కరువు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో నియోజకవర్గానికి నీళ్ళు తెచ్చి ఒక్క ఎకరా కూడా ఎండిపోనివ్వలేదని అన్నారు. మోడీ మరోసారి ప్రధాని అయితే ఇక భవిష్యత్ లో ఎన్నికలు జరగవు అని, ఇవే చివరి ఎన్నికలు అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్, మానకొండూర్ మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు కోడూరి సత్యనారాయణ గౌడ్, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మండలాలు అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అశ్వవాహనంపై ఊరేగిన స్వామివారు

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం లక్ష్మీనరసింహాస్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలు అశ్వ వాహనంపై ఉంచి బెజ్జంకి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించినారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకి పై ఉంచి పలువురు ఎత్తుకొని ఊరేగింపు తీశారు. స్వామివారి కి పలువురు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి కొబ్బరికాయలను కొట్టి పల్లకి కింద నుండి అటూ ఇటూ తిరిగి మొక్కుకున్నారు. స్వామి వారి ఆలయంలో నిత్య హెూమం బలిహరణం జరిగింది.

GENERAL NEWS

# కాంగ్రెస్ ఉన్నన్ని రోజులు కార్మికుడే రాజు

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**తెలంగాణ క్యాపిటల్, రామగుండం:** బిఆర్ఎస్, బిజెపి రెండు కలిసి సింగరేణిని ప్రయివేట్ పరం చేయాలని చూస్తున్న విషయం తెలిసిందేనని.. కాంగ్రెస్ పార్టీ ఉన్నన్ని రోజులు కార్మికుడే రాజు అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. కార్మికుని చెమట చుక్కే నేడు దేశానికి కరెంటు రూపంలో కాంతినిస్తోందని, సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, వంశీకృష్ణను గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తాడని అన్నారు. శనివారం 8 ఇంక్లైన్ కాలనీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దివంగత గడ్డం వెంకటస్వామి వారసుడు వంశీకృష్ణ పోటీలో ఉన్నారని, చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి భట్టి సహకారంతో, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ వేజ్ బోర్డు చైర్మన్ గా కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేందుకు పోరాటం చేసే వ్యక్తి అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టామని అన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు. సింగరేణి కార్మిక క్షేత్రంలో కుర్చీ వేసుకొని కూర్చుంటానన్న కేసీఆర్ ఏనాడైనా కార్మికుల సమస్యల గురించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి తోడు దొంగలని, ఇటీవల జరిగిన ఎన్నికలలో రావణాసుర వద వలే ఎంత అంతమొందించినా మళ్లీ పుట్టుకు వచ్చినట్లు ఎంపీ ఎన్నికలు ఉన్నాయని మళ్లీ వస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మా బిల్లులు వెంటనే చెల్లించండి

**ఎంపీడీవో కార్యాలయం ముందు మాజీ సర్పంచుల ధర్నా**



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** తమ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఇల్లంతకుంట మండలంలోని మాజీ సర్పంచులు ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రోజున మండల మాజీ సర్పంచులు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు కూర్చున్నారు. ధర్నాలో పాల్గొన్న సర్పంచులు తమ బిల్లులు చెల్లించాలని కరపత్రాలను చూపెడుతూ నిరసన వ్యక్తపరిచారు. మండలంలో మాజీ సర్పంచ్లకు బిల్లులు రావాల్సి ఉందని అవి వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. తమ బిల్లులను చెల్లించడంలో ప్రభుత్వం ఆలస్యం చేసినట్టుంటే జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మాజీ సర్పంచులు అందరము పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాగా ఒక గంట సేపు ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించిన అనంతరం పై విషయాల మేరకు వినతి పత్రం ఎంపీడీవో కు ఇవ్వడానికి వెళితే తీసుకోవడానికి ఎంపీడీవో నిరాకరించారు . పైగా సీటు లోంచి లేచి బయటకు వెళ్లారు. ఎంపీడీవో వెనకాలే మాజీ సర్పంచులు వెళ్లారు. ఎంపీడీవో కార్యదర్శుల సమావేశం జరుగుతున్న మందిరానికి వెళ్లగా , మాజీ సర్పంచులు కూడా వెళ్లి తమ వినతి పత్రం ఎందుకు తీసుకోరని తమతో ఎందుకు మాట్లాడరని మాజీ సర్పంచులు కట్ట వెంకటరెడ్డి, చల్ల నారాయణ ప్రశ్నించారు. అయినా ఎంపీడీవో మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. కొంతసేపు సర్పంచులు ఎండిఓ గారిని వివిధ ప్రశ్నలు అడిగి సమాధానం రాకపోవడంతో వెనుతిరిగి వెళ్లారు. ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, ఇల్లంతకుంట గ్రామ మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి , వల్లంపట్ల మాజీ సర్పంచ్ కట్ట అనసూయ , రహీంఖాన్పేట్ మాజీ సర్పంచ్ బిళ్ళవేని పరశురాం, బెజ్జంకి లత, మంద సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన హైమద్ అలీ



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ఇటీవల నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్గా నియమితులైన హైమద్ అలీ శనివారం నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఏ మొసీన్తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు కేటాయించిన ఈ పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని, ఈ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మైనారిటీలను ప్రత్యేకంగా ఓటు అభ్యర్థించడంతోపాటు వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తానని పొన్నం ప్రభాకర్కు హైమద్ అలీ తెలిపారు. మైనారిటీల సంక్షేమం పట్ల గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలపై విస్తృత ప్రచారం చేయాలని పొన్నం ఆదేశించారు.



# బీజేపీలో చేరిక

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మానకొండూరు మండలంలోని చెంచెర్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు శనివారం బిజెపిలో చేరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సమక్షంలో చందర్ల మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జిల్లెల్ల రాజమౌళి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల వర్కోలు శంకర్, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోలె రఘు, వర్కోలు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు రఘు, ఇదిలాపురం సతీష్, భాస్కరా చారి, మునిగంటి శ్రీనివాస్, వర్కోలు అజయ్, దూలం కుమార్, నాగరాజు గాలిపల్లి, శివ చరణ్, బండ భాను తేజ, మునిగంటి చందన తదితరులు బిజెపిలో చేరగా బండి సంజయ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మండల ఇన్చార్జి ఎడబోయిన రామకృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు యదులాపురం అశ్విన్ తేజ, మండల కార్యవర్గ సభ్యులు లక్కర్స శ్రీనివాస్ పాల్గొన్నారు.




# ఇల్లంతకుంట పీఎస్ తనిఖీ

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను చూశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇల్లంతకుంట ఎస్సై ఎల్ రాజు గౌడ్ కు సూచించారు. అంతేకాకుండా స్టేషన్ పరిధిలో నేరాల పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు . పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఎస్సై కి సూచించారు . సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని బ్లూ కోర్స్ , పెట్రోల్స్ సిబ్బంది 24 గంటల పాటు ముమ్మ రంగా పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్సై కి ఎస్పి సూచించారు . విధుల పట్ల అలసత్వం వహిస్తే సదరు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటానని ఎస్పీ పోలీసులను హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు ,సున్నిత ప్రాంతాల, ను రౌడీషీటర్ల , నేరస్తుల , వివరాలను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. లోకసభ ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లను నిర్వహించి ఓటర్లకు భద్రతాభావాన్ని కలిగించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన చేశారు. ఆయన వెంట సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లతో కోఆర్డినేషన్ సమావేశం

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి పల్లె దావఖాన పరిధిలోని ఐదు గ్రామాల అంగన్వాడీ టీచర్లతో కోఆర్డినేషన్ సమావేశం శనివారం రోజునఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లె దావకాన డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో వచ్చే న్యూట్రిషన్ డిజార్డర్స్, సామ్ అండ్ మామ్ గురించి అంగన్వాడీ టీచర్లకు డాక్టర్ రమేష్ వివరించారు. గ్రామాల్లో గర్భవతుల లిస్టు అంగనివాడి కేంద్రంలో ఆశా వర్కర్ల వద్ద ఒకే విధంగా ఉండాలని ఇద్దరి మధ్య కోఆర్డినేషన్ ఉండాలని డాక్టర్ రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం సులోచన , కవిత, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## భాష రాని బండి పార్లమెంట్‌లో ఎలా మాట్లాడుతారు..?

### డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి హిందీ రాదని, ఇంగ్లిస్ రాదని, ఇక పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఎలా మాట్లాడుతారని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం డీసీసీ కార్యాలయంలో ఆయన ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. బిజెపిలో చేరిన వారు పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పొన్నం ప్రభాకర్ కడిగిన ముత్యం లాంటి వారని అన్నారు. గడిచిన 5 ఏండ్లలో బండి సంజయ్ చేసింది కేవలం తీగలగుట్ట పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం మాత్రమే, ఆ పనులూ అరకొరగా జరుగుతున్నాయ ని అన్నారు. బిజెపి నాయకులు తమతో వస్తే పొన్నం చేసిన అభివృద్ధిని చూపిస్తామని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ఓటమి ఖాయమన్నారు. పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. పొన్నం ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేసే బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎర్ర గడ్డలో బండికి గది సిద్ధమైందని అన్నారు.

# కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలి

### గారడీల బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

### కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయని.. ఇప్పటి వరకు కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థినే ప్రకటించకపోవడం దేనికి సంకేతమని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మైనారిటీ నాయకుడు జమీల్ గార్లతో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని...ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని.. ఈ అబద్దాల కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బంగాళాఖాతంలో కలపాలని...ప్రచార అస్త్రాలు..గారడీ మాటలతో మోసం చేస్తున్న బీజేపీ కి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు 150 మెడికల్ కళాశాలలు మంజూరు చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు మాత్రం ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వలేదన్నారు. ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ నయాపైసా అభివృద్ధి చేయలేదని...ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ...మత రాజకీయాలు చేస్తున్నారని....చేసిన అభివృద్ధి చెప్పమంటే బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఇచ్చే నిధులు తాను తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. బండి సంజయ్ అసమర్ధత ద్వారా కరీంనగర్ కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ ఇతర రాష్ట్రాలకు వెల్లిందని...బండి సంజయ్ ఒక్క గుడికి నిధులు తేలేదన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్-మనోహరబాద్ రైల్వేలైన్ తెచ్చాను, కరీంనగర్ లో 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణానికి నిధులు తెచ్చాను...కొండగట్టు ఆలయానికి 332 ఎకరాల ఫారెస్టు భూమిని కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తీసుకొస్తానని..ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలన్నారు. కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీ చేసి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 2004లో ఐదుగురు ఎంపీలం గెలిచి పార్లమెంట్ లో తెలంగాణ కోసం కొట్లాడినం...కాంగ్రెస్,బీజేపీ పార్టీలు ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించలేదన్నారు.32 రాజకీయ పార్టీల దగ్గరకు తిరిగి, 28 రాజకీయ పార్టీలను ఒప్పించి పార్లమెంట్ లో గళమెత్తితే విధిలేని పరిస్థితి లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్, బీజేపీ లను ఎదిరించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీల గొంతుక తప్పకుండా ఉండాలన్నారు.

## స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రధాని కావాలనుకుంటున్నారు..

### 'గడపగడపకూ కాంగ్రెస్ పంచ న్యాయాలు'కు విశేష స్పందన

### సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మార్కెట్ రోడ్డు లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గడప గడపకు పంచ న్యాయాలు కార్యక్రమం ద్వారా పాద యాత్ర చేసుకుంటూ పంచ న్యాయాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాల పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు.పది సంవత్సరాల బిజేపి పాలన పై ప్రజలు విసుగు చెందారని బండి సంజయ్ కుమార్ గత అయిదేళ్లలో ఏమీ చేయని అసమర్థ ఎంపిగా మిగిలి పోయాడని ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డివిజన్ భాద్యుడు దన్న సింగ్, అబ్దుల్ రహేమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి చాంద్, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య, దండి రవీందర్, లాయక్, షబానా మహమ్మద్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, బషీర్, భారీ, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, తిరుమల, పద్మ, సలిమొద్దున్, ఆమెర్, షేహెన్షా, మోసర్ల రాంరెడ్డి, శ్రీరాముల రమేష్, సతీష్ రావు, దీకొండ శేఖర్, కిరణ్ రెడ్డి, ఇమ్రాన్, ఆశ్రఫ్, ఖలీల్, ఆంజనేయులు, మాసుం ఖాన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కటకం కృష్ణ, జిలకర రమేష్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992